విశాలాంధ్ర



శ్రీ పొట్టిశ్రీరాములు

నెల్లూరు జిల్లా

పట్టణాన్ని అభివృద్ధి చేస్తాం:మేకపాటి

విశాలాంధ్ర-ఉదయగిరి:ఉదయగిరిఅభివృద్ధి చెందాలంటే వస్తున్న జాతీయ రహదారి అనుసంద రహదారులకు పట్టణ దుకాణదారులు సహకరించాలని అభివృద్ధిని చేసి చూపిస్తాని ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి వెల్లడించారు. స్థానిక బస్టాండ్ సెంటర్లో ఆయన పంచాయతీ కార్యదర్శి ఆర్ నరసయ్య ఉపసర్పంచ్ ముర్తుజా హుస్సేన్ తో బస్టాండ్ సెంటర్ ను పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉదయగిరి పట్టణంలో జాతీయ రహదారి నూతనంగా నిర్మించబోతున్న సందర్భంగా జాతీయ రహదారికి అనుసంధానంగా పట్టణంలోని గండిపాలెం సీతారాంపురం మార్గం వైపు ఉండే రోడ్లు వెడల్పుకు చర్యలు చేపడుతున్నామని అందుకు దుకాణ యాజమానులు పట్టణ ప్రజలు సహకరించాలని ఇతర ప్రాంతాలకు వలసలు నివారణ ముఖ్యంగా అనేకమంది ఉపాధి దొరుకుతుందని వివరించారు. దానితో పట్టణం మరింత అభివృద్ధి చెందుతుందని సర్వే చేపట్టే అధికారులకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే అధికారులు నిర్మాణ పనులు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ అక్కి భాస్కర్ రెడ్డి, సర్పంచ్ గౌస్ మొహిద్దీన్, మాజీ సర్పంచ్ ఓబుల్ రెడ్డి తదితర వైసిపి నాయకులు దుకాణ యాజమానులు పాల్గొన్నారు.

సిద్దేశ్వరంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-సీతారాంపురం :సీతారామ పురం మండలం లోని ప్రముఖ పుణ్య క్షేత్రం ఘుటిక సిద్దేశ్వరంలో శుక్రవారం ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్ర శేఖర్ రెడ్డి, నియోజకవర్గం ప్రచార కార్య దర్శి శాంతి కుమారి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు వారికి సాదర స్వాగతం పలికారు. తొలుత గణపతి పూజ నిర్వహిం చారు.శివుడికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇష్ట కామేశ్వరి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించి అమ్మ వారిని పూజించి మొక్కుకున్నారు. కాశి నాయన వద్ద పూజలు నిర్వహించారు. శాంతి కుమారి గారు ధ్వజ స్తంభం వద్ద 365 దీపాలు వెలిగించి పూజలు చేశారు.గోమాత పూజ,నవగ్రహ పూజ నిర్వహించారు. ఆలయ పూజారులు,ఆలయ కమిటీ లు ఎమ్మెల్యే చంద్ర శేఖర్ రెడ్డి, శాంతి కుమారిని పూల మాల, శాలువాల తో సత్కరించారు.సిద్దేశ్వరం యొక్క ప్రాముఖ్యత గురించి వారికి వివరించారు.

విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో జాతీయ విద్యా దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో:వీఎస్‌యులో జాతీయ సేవా పథకం అధ్వర్యంలో జాతీయ విద్యా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉపకులపతి ఆచార్య జి యం సుందరవల్లి ముఖ్య అతిథిగా విచ్చేసి మౌలానా అబుల్‌కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఉపకులపతి మాట్లాడుతూ దేశంలో విద్యాభివృద్ధికి విశేష కృషి చేసిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ పుట్టినరోజును జాతీయ విద్యా దినోత్సవంగా పాటిస్తున్నారు అని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చాక మన దేశానికి మొదటి విద్యాశాఖ మంత్రిగా ఉపరాష్ట్రపతి గా ఆజాద్ సేవలు అందించారు అని అన్నారు.ఆయన చేసిన సేవలు మరియు దేశభక్తి యువత ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.దేశంలో ఆధునిక విద్యా విధానాన్ని తీసుకురావడానికి కలాం తన వంతు కృషి చేశారు. భారత జాతి విద్యా విధానంలో ఎన్నో సేవలందించారు.భారత ప్రభుత్వం కూడా నూతన విద్యావిధానం ద్వారా ఒక క్రొత్త అధ్యాయానికి నాంది పలికింది అని అన్నారు. రిజిస్ట్రార్ డా. పి. రామచంద్రా రెడ్డి గారు మాట్లాడుతూ దేశంలో ఆధునిక విద్యా విధానాన్ని తీసుకురావడానికి క వంతు కృషి చేశారు. భారత జాతి విద్యా విధానంలో ఎన్నో సేవలందించారు అన్నారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆచార్య జి విజయ ఆనంద కుమార్ బాబు, ఆచార్య సుజా ఎస్ నాయర్, సమన్వయ కర్త డా. ఉదయ్ శంకర్ అల్లం డా. కె విద్యా ప్రభాకర్, డా. సి కిరణ్మయి మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

అనంతసాగరం గృహ నిర్మాణ కార్యాలయం మూత

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో :ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉదయం 10:30 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు తెరిచి ఉండాలి. అయితే 12:30 కావస్తున్న ఇప్పటి వరకు కార్యాలయం తెరవకపోవడంపై పలు విమర్శలకు తావునిస్తున్నది. మీడియా, పలు పత్రికల్లో గృహ నిర్మాణా కార్యాలయం పై ప్రచురించిన మార్పు రాలేదు.గృహ నిర్మాణ శాఖ అధికారులు ఎప్పుడూ ఉంటారు తెలియని పరిస్థితి నెలకొనడంతో లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు.జిల్లా ఉన్నతాధికారులు స్పందించి కార్యాలయం తెరవకపోవడంపై విచారించవలసిన అవసరం ఎంతైనా ఉందని మండల ప్రజలు కోరుతున్నారు.

ప్రతి శుక్రవారం రైతులతో సమావేశం కావాలి:నెల్లూరు రవీంద్రారెడ్డి

విశాలాంధ్ర-రాపూరు:వ్యవసాయ సహాయకులు గ్రామల లో ప్రతి శుక్రవారం రైతులతో సమావేశం కావాలని నెల్లూరు రవీంద్రా రెడ్డి తెలియజెసారు.శుక్రవారం రాపూరు పట్టణంలోని రైతు భరో సా కేం ద్రంలోవ్యవసాయసలహా మండలి సమావేశంలో వ్యవసాయ సలహామండలి చైర్మన్ నెల్లూరు రవీంద్రారెడ్డి అద్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భం గా మాట్లాడుతు రైతులు అవస రాలు తెలుసుకోనెందుకు వ్యసాయ సహాయకులు గ్రామాలలో ప్రతి శుక్రవారం సమావేశం నిర్వ హించాలని, అలాగే వర్షాకాలం లో నిమ్మ చెట్లకు వచ్చే తెగుళ్ళకు ఎలాంటి పురుగు మందులు వాడాలి అనే విష యాలను రై తులకు తెలపాలని తెలియజె సారు. వ్యవసాయ సంచాలకులు బాలాజీ నాయక్, హర్టి కల్చర్ అధికారి ఆనంద్ రైతులకు వ్యవసా యనికి సంబంధిం చి పలు విషయాలను చర్చించారు.ఈ కార్యక్రమంలో రాపూరు మండల వైసిపి పార్టీ అధ్యక్షులు రమణారెడ్డి, వ్యవసాయ అధికారి సోమసుందర తదితరులు పాల్గొన్నారు.

భూములిచ్చిన యజమానులు ఆర్డిఓ కార్యాలయంలో హాజరు కావాలి

విశాలాంధ్ర-మనుబోలు:మనుబోలు మండలం గురువిందపూడి గ్రామంలో 2018 సంవత్సరంలో శైలగిరి లేబెట్ కు భూములు ఇచ్చిన యజమానులు నెల్లూరు ఆర్డీవో కార్యాలయానికి హాజరు కావాలని ఒక ప్రకటంలో మండల రెవెన్యూ శాఖ అధికారి సుధీర్ పేర్కొన్నారు. భూములు ఇచ్చిన యజమానులు ఆధారాపత్రాలతో కలవాలని సూచించారు. భూములు ఇచ్చిన యజమాను ల ఆధారములు, ఫోన్ నెంబర్లు లేనందువల్ల ఈ ప్రకటన ద్వారా హాజరు కావాలని కోరుతున్నారు. జాతీయ రహదారి విస్తరణ కొరకు భూమి సేకరించిన విషయం అందరికీ తెలిసిందే ఈ క్రమంలో గ్రామ సర్వే నంబర్లు భూములు ఇచ్చిన యజమానులు ఈసీ లింకు డాక్యుమెంటు తదితర ఆధారాలతో హాజరుకావాలని, నష్టపరిహారం చెల్లించేందుకు అన్ని రకాల ఆధారాలు భూమి ఇచ్చిన యజమానుల వద్ద ఉండాలని సూచించారు.

జగనన్న శాశ్వత భూహక్కు చట్టంపై శిక్షణ తరగతులు

విశాలాంధ్ర-సీతారాంపురం : సీతారాంపురం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో వైయస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు మరియు భూ రక్ష పథకం పై అవగాహన మరియు శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలోఈ ఓ పి ఆర్ డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 100 సంవత్సరాల తరువాత గ్రామీణ పట్టణ ప్రాంతాలలో స్థిరాస్తి సర్వే చేయించి హక్కుదారులకు ప్రాపర్టీ కార్డ్స్ అందజేసే విన్నితున కార్యక్రమాన్ని టీం వర్క్‌తో జయప్రదం చేయాలంటూ అందుకు తగ్గ కార్యాచరణను సూచించారు. ఈ సదస్సులో తాసిల్దార్ మండల సర్వేయర్ పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు సర్వేయర్లు ,ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ,డిజిటల్ అసిస్టెంట్‌లో పాల్గొన్నారు.

జగనన్న శాశ్వత భూ హక్కు - భూ రక్ష పై అవగాహన

విశాలాంధ్ర -కలిగిరి: మండల కేంద్రమైన కలిగిరిలోని మండల ప్రజా పరిషిత్ కార్యాలయంలో ఎంపీడీఓ ఆర్. కళాదర్ రావు ఆధ్వర్యంలో జగనన్న శాశ్వత భూహక్కు -భూ రక్షా పథకం పై సమావేశం జరిగింది. ఈ సమావేశం లో భాగంగా స్వామిత్వ కార్యక్రమం పై మండలంలోని 14 సచివాలయాల విల్లెజ్ లెవెల్ కమిటీ లకు సంబంధించిన పంచాయతీ కార్యదర్శి, రెవిన్యూ కార్యదర్శి, సర్వేయర్, %ణారా, జూా% లకు శాశ్వి త భూ హక్కు - భూ రక్ష పథకం పై అవగాహనా కల్పించి శిక్షణా తరగతులు నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణా కార్యక్రమం లో విస్తరణ అధికారి వెలుగోటి మధు స్వామిత్వ కార్యక్రమం వివరిస్తూ రాబోవుకాలంలో అన్నీ గ్రామాలలో ఈ పథకం ద్వారా గ్రామకంఠం, వ్యవసాయేతర భూములలో స్టిరాస్తులను లను అదునాతన పరిజ్ఞానంతో సర్వే చేసి ప్రతి కుటుంబానికి గుర్తింపు గా ప్రాపర్టీ కార్డులు ఇవ్వడం జరుగుతుంది అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల సర్వేయర్ షేక్ కౌసర్ పాల్గొన్నారు.

విద్యా వ్యవస్థను బలోపేతం చేసిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ :కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మన దేశంలో విద్యా వ్యవస్థ పటిష్టతకు, విద్యా వ్యవస్థను మెరుగుపరిచేందుకు కృషి చేసిన మహనీయులు భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ఆనంఅరుణమ్మ పేర్కొన్నారు.భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ 135వ జయంతి కార్యక్రమం శుక్రవారం కలెక్టరేట్ ఆవరణలోని తిక్కన ప్రాంగణంలో ఘనంగా జరిగింది. ఈ సంధర్భంగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, జిల్లా కలెక్టర్ కె.వి.ఎన్ చక్రధర్ బాబు, నగర మేయర్ పోట్లూరి స్రవంతి, ఆప్కాస్ చైర్పర్సన్ (షేక్ సైదాని, ముస్లీమ్ సంచార జాతుల వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్ పర్సన్ సయ్యద్ ఆసిఫా, జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్ లతో కలసి భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సంధర్భంగా జిలా పరిషత్ చైర్ పర్సన్ అరుణమ్మ మాట్లాడుతూ దేశ మొదటి విద్యా శాఖ మంత్రి గా పనిచేసి, గొప్ప విద్యా విధానానికి మంచి పునాది వేసి విద్యా వ్యాప్తికి పెద్ద ఎత్తున కృషి చేసారన్నారు. స్వాతంత్ర్య సమరయోధునిగా, స్వతంత్ర భారత తొలి విద్యాశాఖ మంత్రిగా మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ దేశానికి అందించిన సేవలకు గుర్తుగా ఏటా నవంబర్ 11న జాతీయ విద్యా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని ఆమె తెలిపారు.జిల్లా కలెక్టర్ చక్రధర్ బాబు మాట్లాడుతూ, దేశ విద్యారంగ అభివృద్ధికి భారతరత్న మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. దేశ మొదటి విద్యా శాఖ మంత్రి గా మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ నాటిన విద్యా విత్తనాలవల్లనేవిద్యావృక్షంఅంచెలంచెలుగా ఎదుగుతూ వస్తున్నదన్నారు. వారి ముందు చూపుతోనే నేడు ఇతర దేశాలకు తలమానికంగా విశ్వ విద్యాలయాలను ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. మనదేశం ప్రగతి విద్యార్థుల చేతిలో, యువత చేతిలో వుందని, వారంతా విద్యావంతులై ఆర్థిక అభివృద్ధి, సమ సమాజం వైపు వెళ్లాలనే ఉద్దేశ్యంతో విద్యా రంగంలో ఎన్నో సంస్కరణలకు మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ శ్రీకారం చుట్టారన్నారు. ఇప్పుడున్న విద్యా వ్యవస్థకు భీజం వేసి సాంకేతికతను అందిపుచ్చుకుంటూ విధానపరమైన పాలసీలను తీసుకొస్తూ భారతీయతను, జాతి విలువ లను చరిత్రను, మనదేశ ఘనమైన కీర్తిని మర్చిపోకుండా విద్యా వ్యవస్థను రూపొందిచడం జరిగిందన్నారు. అన్నీ భాషలకు సమానత్వం, గౌరవాన్ని రాజ్యాంగంలో కల్పిస్తూ ఉర్దూను అధికార భాషగా గుర్తించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీల సంక్షేమం కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదన్నారు. నేడు ఎన్నో అంశాల్లో ఇతర దేశాలకు ఆదర్శంగా మన దేశం నిలుస్తున్నదని, మైనారిటీలంతా సర్వమత సమానత్వంతో మెలుగుతూ జీవనం కొనసాగించాలని ఆయన చేసిన కృషి ఎనలేనిదన్నారు. వీరి జయంతిని

పురస్కరించుకొని జాతీయ విద్యా దినోత్సవం, మైనారిటీ సంక్షేమ దినోత్సవం నిర్వహించుకోవడం జరుగుచున్నదన్నారు. అలాంటి మహనీయుల త్యాగాలను నేటి యువత స్ఫూర్తిగా తీసుకొని సమసమాజాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. నగర మేయర్ పోట్లూరి స్రవంతి మాట్లాడుతూ, భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ విద్యా శాఖ మంత్రిగా విద్యా రంగం అభివృద్ధి కోసం, లలితా కళలను ప్రోత్సహించేలా ఆయన చేసి కృషి మరవలేనిదన్నారు. విద్యా వ్యాప్తిలో భాగంగా మూడు అకాడమీలను ఏర్పాటు చేసిన ఘనత వీరికి దక్కుతుందన్నారు. విద్యా రంగా స్థాపకులుగా, లలితా కళల ప్రోత్సాహకులుగా వీరు చేసిన సేవలను నేటి యువత స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలన్నారు. ఆయన విద్యాశాఖ మంత్రిగా ఉన్నసమయం లోనే దేశంలో తొలి ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఏర్పాటైందని, అదే విధంగా యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ఆవిర్భవిం చిందని వివరించారు.ఈ సంధర్భంగా ఆప్కాస్ చైర్పర్సన్ షేక్ సైదాని, ముస్లీమ్ సంచార జాతుల వ్లెల్ఫరే కార్పొరేషన్ చైర్ పర్సన్ సయ్యద్ ఆసిఫా, పలువురు ముస్లీం మతపెద్దలు దేశంలో విద్యా రంగం అభివృద్ధి భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ చేసిన సేవలను ప్రశంసిస్తూ ప్రసంగించారు.అనంతరం ఇటీవల లలిత కళలు, సంస్కృతి విభాగంలో రాష్ట్ర ప్రభుత్వ అత్యున్నత అవార్డు వైఎస్ఆర్ అచీవ్మెంట్ అవార్డును స్వీకరించిన ఉదయగిరి చెక్క నగిషీ కేంద్రంనకు చెందిన షేక్ గౌసియా బేగంను జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, జిల్లా కలెక్టర్ కె.వి.ఎన్ చక్రధర్ బాబు సన్మానించారు. ఈ సంధర్భంగా జిల్లాలో ఉత్తమ సేవలందించిన ముస్లీం ఉపాధ్యాయులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ మాలోల, విద్యా శాఖ ఆర్.జె.డి సుబ్బారావు, జిల్లా మైనారిటీ వెల్ఫేర్ అధికారి కనక దుర్గా భవానీ, జిల్లా పరిషత్ సి.ఈ.ఓ చిరంజీవి, సమగ్ర శిక్ష అసిస్టెంట్ ప్రాజెక్టు కొ -ఆర్డినేటర్ ఉషారాణి, డి.ఎస్.డబ్ల్యూ.ఓ వెంకటయ్య, ఐసిడిఎస్ పిడి సౌజన్య, పలువురు ముస్లీం మత పెద్దలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

శాశ్వత ముఖ్యమంత్రి జగనే :నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-బుచ్చిరెడ్డిపాలెం: తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు కుప్పం నియోజకవర్గంలో చిత్తుగా ఓడటం తధ్యమని కోవూరు శాసనసభ్యులు నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మండల పరిధిలోని రేబాల గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాలలో ఇంటింటికి తిరిగి ప్రజలకు ప్రభుత్వం ద్వారా అందిన లబ్ధికు సంబంధించి పత్రాలను అందజేశారు. ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను తెలుసుకుంటూ గడపగడపకి ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డి తిరిగారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పార్టీలకు అతీతంగా సంక్షేమ కార్యక్రమాలను అందిస్తోం దన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో ఇప్పటివరకు నియోజకవర్గంలో 31 సచివాలయాల్లో గడపగడపకు తిరగడం జరిగిందన్నారు. ఎక్కడికి వెళ్లినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. ప్రజల వద్ద నుండి చిన్నపాటి సమస్యలపై విన్నపాలు వచ్చిన వెంటనే వాటిని పరిష్కరిస్తున్నామన్నారు. 31 840 గడపలు తిరగడం జరిగిందన్నారు. మూడు సంవత్సరాల కాలంలో రేపాల గ్రామంలో 20

కోట్ల 20 లక్షలకు పైగా ఖర్చు పెట్టడం జరిగిందన్నారు. కులాలు, మతాలు, వర్గాలు, పార్టీలు, అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తు న్నామన్నారు. నవంబర్ నెలలో 21 లక్షల వరకు పెన్షన్ అందించడం జరిగిందన్నారు. సచివాలయం, రైతు భరోసా, గ్రామీణ ఆరోగ్య కేంద్రం సైతం వాటర్ ప్లాంట్ నిర్మాణాలు పూర్తి చేసుకొని ప్రారంభోత్సవాలు జరుపుకున్నాయన్నారు. 96 లక్షలతో ప్రారంభోత్సవాలు జరుపుకున్నా మన్నారు. సంక్షేమం అభివృద్ధికి రెండు కళ్ళు అన్నారు. ముఖ్యమంత్రి జగన్ పై చంద్రబాబు నాయుడు అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు.

సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించండి : ఎమ్మెల్యే మేకపాటి

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో:ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వస్తున్న సమస్యలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి తెలిపారు.శుక్రవారం నెల్లూరులోని మేకపాటి కార్యాలయంలో డీఎల్ డీఓ, నియోజకవర్గంలోని అన్ని మండలాల ఎంపీడీఓలు, మున్సిపల్ కమీషనర్ తో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో తాను చేపడుతున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వస్తున్న సమస్యలపై అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి నవరత్నాల పథకాలు అందచేసేందుకు ఉండే సమస్యలను పరిష్కరించ డంలో ప్రత్యేక చొరవ చూపాలని అన్నారు. రెండు నెలలకోసారి మళ్లీ

రివ్యూ చేపడుతామని, సమస్యలను పరిష్కరించడంలో ఎప్పటికప్పుడు అశ్రద్ధతగదన్నారు.గడపగడపకు మన ప్రభుత్వం చేపట్టబోయే గ్రామాల్లో ముందుగానే సమస్యలను గుర్తించి పరిష్కారం చూపెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

జగనన్న ఇళ్ళు - పేదలకు కన్నీళ్లు

జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్

విశాలాంధ్ర-నెల్లూరు (కార్పొరేషన్): జగనన్న ఇళ్ళు పేదలకు కన్నీళ్లు మిగుల్చుతున్నాయని జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ ఆవేదన వ్యక్తం చేశారు. నెల్లూరులోని జిల్లా జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన నగర అధ్యక్షుడు దుగ్గి శెట్టి సుజయ్ బాబు ఆధ్వర్యంలో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ మాట్లాడుతూ రాష్ట్రంలో 68 వేల ఎకరాలలో 28 లక్షల ఇళ్లు నిర్మిస్తామని సీఎం జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల ముందు హామీ ఇచ్చారని గుర్తు చేశారు. జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్, జిల్లా అధ్యక్షుడు చెన్నారెడ్డి మనుక్రాంత్ రెడ్డి ఆదేశాలు మేరకు జగనన్న ఇల్లు పేదలకు కన్నీళ్లు పేరుతో 12, 13, 14 తేదీల్లో డిజిటల్ క్యాంపెయిన్ నిర్వహిస్తున్నామని తెలిపారు. నెల్లూరు జిల్లాలో జనసేన నాయకులంతా జగనన్న మోసం అని సోషల్ మీడియా ట్యాగ్ లైన్ తో వైరల్ చేసే విధంగా ప్రణాళిక రూపొందిస్తున్నామని గునుకుల కిషోర్ తెలిపారు.

జనసేన నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్ బాబు మాట్లాడుతూ నెల్లూరులో పదివేల ఇళు నిర్మిస్తామని చెప్పిన ప్రజా ప్రతినిధులు పేదలకు ఇల్లు నిర్మించకపోగా వారి సొంతభవనాలు మాత్రం నిర్మించుకుం టున్నారని విమర్శించారు. పదివేల ఇళ్లలో కనీసం 50 కూడా పూర్తి కాలేదని ధ్వజమెత్తారు. టిడ్కో ఇళ్ళను జనసేన జిల్లా పార్టీ అధ్యక్షుడు చెన్నారెడ్డి మనుక్రాంత్ రెడ్డి, ఇతర నాయకులతో కలిసి త్వరలో పరిశీలిస్తామని వివరించారు. అల్లిపురం, భగత్ సింగ్ కాలనీలో పూర్తయిన టిడ్కో ఇళ్ళను తక్షణమే లబ్దిదారులకు అందజేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బద్దిపూడి సుధీర్, జిల్లా అధికార ప్రతినిధి కారంపూడి కృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి షేక్ ఆలియా, ప్రశాంత్, హేమంత్, నగర కమిటీ కార్యదర్శులు సాయి మోహన్, జీవన్, అక్కి శెట్టి శ్రీధర్, కనగలూరు సురేష్, శ్రీకాంత్, వినయ్ కుమార్, పృధ్వి అలె క్స్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగనన్న ఇల్లు పేదలకు కన్నీళ్లు ప్లకార్డులు ప్రదర్శించారు

జగనన్న శాశ్వత భుహక్కు పథకంపై అవగాహన :తాహశీల్దార్

విశాలాంధ్ర-తోటపల్లిగూడూరు: భవిష్యత్‌లో భూ వివాదాలకు అవకాశం వుండకూడదన్న ఉద్దేశ్యం తో ప్రభుత్వం సమగ్ర సర్వే ప్రక్రియ చేపట్టినట్లు తాసిల్దార్ హమీద్ పేర్కొన్నారు. పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు శుక్రవారం తోటపల్లిగూడూరు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో స్వమిత్వ వైయస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు మరియు భూ రక్ష పథకం పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఎంపీడీఓ కన్నం హేమలత అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో తాసిల్దార్ హమీద్ మాట్లాడుతూ భూములు, ఆస్తుల రక్షణకు ప్రభుత్వం చేపట్టిన వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు - భూ రక్ష పథకంలో భాగంగా రీసర్వే పూర్తి కావచ్చిందన్నారు. భూములకు సంబంధించిన సమగ్ర భూసర్వే రికార్డులను ప్రభుత్వానికి అందజేస్తున్నట్లు హమీద్ చెప్పారు. వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకం ద్వారా మంచి కార్యక్రమానికి ప్రభుత్వం ముందడుగు వేస్తోందన్నారు. దేశంలో తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ లో అత్యంత శాస్త్రీయ పద్దతిలో సమగ్ర భూ సర్వే ప్రక్రియ జరుగుతోందని తాసిల్దార్ తెలిపారు. భూమికి చెందిన నిర్దిష్టమైన హద్దులు, హక్కులు ఇప్పటివరకు లేవని తెలిపారు. కేవలం 90 శాతం కేసులు సివిల్ వివాదాలకు సంబంధించినవేనని ఆయన

చెప్పారు. శాస్త్రీయ పద్దతుల్లో భూములకు నిర్దిష్టంగా మార్కింగ్ చేసి ప్రతి ఒక్కరికీ ఐడెంటిఫికేషన్ నంబర్ ఇస్తే ల్యాండ్ వివాదాలకు చెక్ పెట్టొచ్చన్న ఉద్దేశ్యంతోనే ప్రభుత్వం ఈ ప్రక్రియకు శ్రీకారం చుట్టిందని హమీద్ తెలిపారు. రీసర్వే పూర్తి అయిన అనంతరం గ్రామాల్లోనే రిజిస్ట్రేషన్ కార్యక్రమాలను ప్రారంభించడం జరుగుతుందని తాసిల్దార్ తెలిపారు. కార్యక్రమంలో మండల విస్తరణాధికారి (పంచాయతీ రాజ్ రూరల్ డెవలప్మెంట్) నారాయణ రెడ్డి, డిప్యూటీ ఇన్స్పెక్టర్ అఫ్ సర్వేయర్ శ్రీరామూర్తి, మండల సర్వేయర్ విజయ్, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, సర్వేయర్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, డిజిటల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

బీదా మస్తాన్‌రావుకు నాయకుల అభినందనలు

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో: రాజ్యసభ సభ్యులు బీదా మస్తాన్ రావు అమెరికా పర్యటన ముగించుకొని నెల్లూరు విచ్చేసిన సందర్భముగా ఈరోజు బి ఎం ఆర్ ఆఫీస్ నందు వారిని నూరుబాషా సంఘేము తరపున కలసి అభినందనలు తెలియచెయ్యడము అయినది. ఈ సందర్భముగా బీద మస్తాన్ రావు నూరుబాషా లకు అండగా ఉంటానని , వారికీ ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకొని రావలెనని తెలియ చెయ్యడము జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు షేక్ సలీమ్, నగర అధ్యక్షులు బాబర్ జాన్ , యూత్ ప్రధాన కార్యదర్శి జహీర్ లు పాల్గొనడము జరిగినది .

మేకపాటి కలిసిన కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి

విశాలాంధ్ర -ఉదయగిరి :ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి కలిశారు. గురువారం స్థానిక వైసీపీ క్యాంపు కార్యాలయంలో ఉదయగిరి ఎమ్మెల్యేను కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి కలిశారు. అనంతరం పలు అంశాలపై సుదీర్ఘ చర్చలు చేశారు. అనంతరం ఉదయగిరి సెబ్ కార్యాలయ అధికారి ఎం.రవీంద్రబాబు బాధ్యతలు చేపట్టి ఎమ్మెల్యేను మర్యాదపూర్వ కంగా కలిశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ముర్తుజా హుస్సేన్ వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇన్సాఫ్ ఆధ్వర్యంలో మౌలానా జయంతి

విశాలాంధ్ర-బ్యూరోనెల్లూరు: మౌలానా జయంతిఅజాద్ సెంటర్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షులు అజీజ్ అహ్మద్ మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ స్వాతంత్ర ఉద్యమ పోరాటంలో పది సంవత్సరాలు జైలు జీవితాన్ని గడిపారు బ్రిటిష్ వారి దాస్టికాన్ని ఎదిరించి పోరాడిన వ్యక్తి స్వాతంత్రం వచ్చిన తర్వాత మొట్టమొదటి సారి విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు తీసుకొని విద్య అందరికీ అందాలని విద్యలో ఎన్నో సంస్కరణలు తీసుకురావడం జరిగింది పెద్దవారికి కూడా విద్య అందించాలని వయోజనవిద్య పేరుతో పెద్దవారికి విద్యను అందించారు ఇలా ఎన్నో దేశానికి ఉపయోగపడే పనులు చేసినటువంటి వ్యక్తి మౌలానా అబుల్ కలాం ఆజాద్ గారు ఆయనని స్మరిస్తూ ఈరోజు ఆయన జయంతిని జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో ముఫ్తీ ఇలియాస్, టిడిపి నాయకులు సాబీర్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్లావుద్దీన్, ఎస్ డి పి ఐ నాయకులు రఫీ, జియా, మౌలానా, లతీఫ్ అహ్మద్, ఉమర్, షఫీ, తదితరులు పాల్గొన్నారు

నేడు జిల్లా సీనియర్ షూటింగ్ బాల్ జట్ల ఎంపికలు

విశాలాంధ్ర-బుచ్చిరెడ్డిపాలెం: నెల్లూరు జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా సీనియర్ షూటింగ్ బాల్ జట్ల ఎంపికలు ఈనెల 12వ తేదీ నాడు నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ పరిధిలోని డిఎల్ఎన్ఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో మధ్యాహ్నం నిర్వహిస్తున్నట్లు నెల్లూరు జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు మోర్ల భరత్ కుమార్ భీమ తాటి వెంకటరమణయ్య ప్రకటనలో తెలియజేశారు. ఆసక్తి గల క్రీడాకారులు ఆధార్ కార్డు తీసుకుని హాజరు కావలెను ఇక్కడ ఎంపిక కాబడిన క్రీడాకారులు రాష్ట్రస్థాయి క్రీడా పోట్ల పాల్గొన్నారు.

సెంబ్ కార్ప్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ 5ఎస్' భద్రతా సెర్టిఫికేషన్

విశాలాంధ్ర-తోటపల్లి గూడూరు: తోటపల్లిగూడూరు మండలం సముద్ర తీర ప్రాంతంలో గల సెంబ్ కార్ప్ఎనర్జీ ఇండియా లిమిటెడ్ కు "5ఎస్" సర్టిఫికేషన్ లభించింది. కంపెనీ అత్యంత భద్రతా ప్రమాణాలను పాటిస్తున్నట్లు క్వాలిటీ సర్కిల్ ఫోరమ్ ఆఫ్ ఇండియా అనే సంస్థ గుర్తించింది. దాంతో శుక్రవారం సెంబ్ కార్ప్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ కంపెనీకి "5 ఎస్" సర్టిఫికేషన్ అందించింది. కంపెనీలో సమగ్రమైన ఆడిటింగ్ నిర్వహించిన అనంతరం ఈ సర్టిఫికేషన్ ను జారీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సెంబ్ కార్ప్ ప్లాంట్ హెడ్ రమేష్ రామన్ కు సర్టిఫికెట్ ను 5 ఎస్ సంస్థ ప్రతినిధులు అందజేశారు.

వంద శాతం అక్షరాస్యత సాధించడమే లక్ష్యం:ఎంపిడివో

విశాలాంధ్ర -పలేటివారి పాలెం: ప్రజల్లో ఉన్న నిరక్షరాస్యతను నిర్మూలించడంతో పాటు 100శాతం అక్షరాస్యత సాధించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపిడిఓ రఫిక్ అహ్మద్ అన్నారు. శ్రీయుత జిల్లా కలెక్టర్ శ్రీ చక్రదర్ బాబు, జిల్లా పంచాయతీ అధికారి శ్రీమతి యం.ధనలక్ష్మి ఆదేశాలమేరకు శుక్రవారం వైయస్సార్ క్రాంతి పథకం కార్యాలయంలో ఎంపిడిఓ రఫిక్ అహ్మద్ ఆధ్వర్యంలో అడల్ట్ ఎడ్యుకేషన్ సూపర్వైజర్ ఏ. చెన్నారెడ్డి సమక్షంలో అక్షర చెతన్యం -2 కార్యక్రమం గురించి మండలంలోని 15 సచివాలయాలకు సంబంధించిన వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెం ట్లకు మరియు మహిళా శిశు సంక్షేమ కార్యదర్శిలకు సంయుక్తంగా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి యంఈఓ రవికుమార్ హాజరై మాట్లాడుతూ వాలంటీర్స్ ద్వారా నిరక్షరాస్యులను గుర్తించి, కార్యా చరణ ప్రణాళిక తయారు చేసుకొని అక్షరాస్యులగా తయారు చేయాలని అన్నారు. జగన్నన్న పచ్చతోరణం కార్యక్రమం లో భాగంగా ప్రతి నిరక్షరాస్యుడు అక్షరాస్యుడు గా మారుస్తూ మనిషి కి ఒక మొక్క నాటి పర్యావరణం కాపాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటీసీ ఇంటూరి భారతి, ఎంపీపీ పొనుగోటి మౌనిక పాల్గొని వెల్ఫేర్ అసిస్టెంట్లకు మరియు మహిళా శిశు సంక్షేమ కార్యదర్శులు అక్షర చైతన్యం -2 గురించి దిశా నిర్దేశం చేసిగతంలో జరిగిన అక్షర చైతన్యం గ్రామపంచాయతీ లో చాలామందిని అక్షరాసులుగా తీర్చిదిద్దరంలో తనకున్న అనుభవాన్ని పంచుకోవటం జరిగింది.ఈ కార్యక్రమం లో సచివాలయాల వెల్ఫేర్ అసిస్టెంట్ లు, మహిళా శిశు సంక్షేమ కార్యదర్శులు

జగనన్న శాశ్వత భూహక్కుపై అవగాహనా సదస్సు

విశాలాంధ్ర-జలదంకి: స్వామిత్వ జగనన్న శాశ్వత భూహక్కు మరియు భూ రక్ష పథకం లో భాగంగా జలదంకి మండల పరిషత్ కార్యాలయం నందు మండల పరిషత్ అభివృద్ధి అధికారి వారి అధ్యక్షతన అవగాహన సదస్సు మరియు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సభలో జలదంకి మండల ఈవో పి ఆర్ అండ్ ఆర్ డి ఆదినారాయణ తాసిల్దార్ వారు మరియు డిప్యూటీ తాసిల్దార్ వారు జగదేక మండల డిజిటల్ అసిస్టెంట్లు పంచాయతీ కార్యదర్శులు వీఆర్వోలు మండల సర్వేయర్లు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణకు కృషి చేయండి: కమిషనర్

విశాలాంధ్ర-నెల్లూరు (కార్పొరేషన్): వర్షాకాలపు సమస్యలను దృష్టిలో ఉంచుకుని సచివాలయాల్లో విధులు నిర్వహిస్తున్న కార్యదర్శులు స్థానికంగా మెరుగైన పారిశుద్ధ్య సేవలు అందించేందుకు కృషి చేయాలని, విధుల పట్ల నిబద్ధతతో వ్యవహరించి క్షేత్రస్థాయి వరకు ప్రజలకు సంక్షేమం అందేలా బాధ్యత వహించాలని కమిషనర్ హరిత సూచించారు. స్థానిక 23/1, 23/2 రాజు వారి వీధి, పోలేరమ్మ చెరువు వీధి సచివాలయాలను కమిషనర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయంలో సంక్షేమ పథకాల అమలు రికార్డులను, సిబ్బంది హాజరును పరిశీలించి, సచివాలయం పరిధిలోని గృహాలు, కమర్షియల్ భవనాలన్నింటికీ చెత్త సేకరణ బిన్స్ పంపిణీ చేసారా అని విచారించారు. కమర్షియల్ ఆస్తి పన్నులతో పాటు, ఇంటింటి చెత్త సేకరణకు యూజర్ చార్జీల వసూళ్ళపై ప్రత్యేక దృష్టి సారించాలని కమిషనర్ సచివాలయం కార్యదర్శులకు ఆదేశించారు. మంచినీటి కుళాయిల నూతన కనెక్షన్ల మంజూరుకు ప్రజల్లో అవగాహన పెంచాలని, అనుమతులు లేని కనెక్షన్లపై తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యదర్శులంతా ప్రభుత్వం సూచించిన డ్రెస్ కోడ్ యూనిఫామ్ ప్రతిరోజూ తప్పక ధరించాలని కమిషనర్ సూచించారు.

జగనన్న శాశ్వత భూ హక్కు పై అవగాహన



విశాలాంధ్ర:- మనుబోలు: జిల్లా పంచాయతీ అధికారి వారి ఆదేశాల మేరకు శుక్రవారం మనుబోలు మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు స్వామిత్వ అనగా వైయస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు మరియు భూ రక్ష పథకం పై అవగాహన మరియు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ యొక్క శిక్షణ తరగతులలో గ్రామ కంఠం స్థలాలపై ,గ్రామ యొక్క సరిహద్దులపై రీ సర్వే నిర్వహించి ఓ ఆర్ ఐ మ్యాపులను తయారు చేయబడును .ఓ ఆర్ ఐ మ్యాపులను తయారు చేయడం పై శిక్షణ తరగతులు మరియు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సమావేశం ఎంపీడీవో గడ్డవరపు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగింది .ఈ సమావేశమునకు మండల పరిషత్తు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రవికుమార్ విస్తరణ అధికారి పుట్టా రమణయ్య, మండల సర్వేయర్ గోపికృష్ణ, పంచాయితీ కార్యదర్శులు చెంచు ప్రసాద్, సుజాత, అంకబాబు, అనిత మరియు డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు గ్రామ సర్వేయర్లు, వీఆర్వోలు పాల్గొన్నారు.

అయ్యప్పస్వామి దేవాలయంలో అన్నదానం

విశాలాంధ్ర:రాపూరు:రాపూరులోనిఅయ్యప్పస్వామి దేవాలయంలో ఈనెల 26 వ తేది నుండి డిసెంబర్ 5 వరకు మాలధరించి దీక్ష పూనిన స్వాములకు జరుగుతున్న నిత్య అన్నదాన కార్యక్రమము శుక్రవారం రాపూరుమండల విద్యాశాఖ అధికారి గుండవో లు శ్రీనివాసులు నిర్వహించి రాత్రి స్వాములకు బిక్ష రాపూరు స్థానికులైన కుమ్మర వీధి కి చెం దిన తుమ్మల పల్లి రమణయ్య కుటుంబ సభ్యులు నిర్వహిం చారు. కార్తిక మాసం సందర్భం గా శ్రీ మహావిష్ణువు పాదాల చెంత కార్తిక మాసం అంతా గోత్ర నామాలు, ప్ర త్యేక పూజలు సాయంత్రం మంత్రోచ్చరణలతో ఆకాశ దీపారాధన, నవంబ ర్ 14 వ తేదిసోమవారం ఆల య ప్రాంగణంలో అయ్యప్ప స్వామి మకరపూజ నిర్వహించడం జరుగుతుందని,శనివారం మధ్యాహ్నం అన్నదాన దాత బండి రత్నాకర్ రెడ్డి-సునంద కుటుంబం సభ్యులు,రాత్రి బిక్ష దాతలు అందిన నారపరెడ్డి-కృష్ణవేణి స్వాములకు దాతలుగా నిర్వహిస్తారు.

విద్యుత్ ఏఈ తీరుపై నిరసన



విశాలాంధ్ర-మర్రిపాడు: మర్రిపాడు మండలంలో సచివాలయ జూనియర్ లైన్మెన్ ల పట్ల విద్యుత్ ఉప కేంద్రం ఏఈ బాలసుబ్రమణ్యం తీరు కు నిరసనగా ఉపకేంద్రం ఎదుట విద్యుత్ కార్మికులు ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ ట్రేడ్ ఎంప్లాయిస్ యూనియన్ డివిజన్ అధ్యక్షులు విజయరామిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ కంప సముద్రం జూనియర్ లైన్మెన్ హరీష్ కు ఏ ఈ మెమో ఇవ్వడం దారుణమన్నారు. బ్రాహ్మణపల్లి ఫీడర్లో బాధ్యతలు నిర్వహించే లైన్మెన్ ఏపిలి గుంట ఫీడర్ లో పనిచేయాలన్న కష్టతరంగా ఉంటుందన్నారు.కార్మికుల పట్ల ఉన్న అసహనంతో లైన్ మెన్ కు మెమో ఇవ్వడం ఎంతవరకు సమాంజసమని నిలదీశారు. మీరు చెపితే వినను వేరే వాళ్ళు చెప్తే వింటానని కార్మికులకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కంప సముద్రం ఏఎల్ఎంకి ఇచ్చిన మెమోను వెంటనే ఏ ఈ వెనక్కి తీసుకోని కార్మికులందరినీ సమాన దృష్టితో చూడాలనిన్నారు.

వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు భూరక్షపై శిక్షణ

విశాలాంధ్ర-అనుమ సముద్రం పేట: వైయస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు పథకాన్ని పకడ్బందీగా నిర్వహించి రైతులకు మేలు చేయాలని ఏ ఎస్ పేట ఎంపీపీ పద్మజా రెడ్డి తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతుల రక్షణ కోసం చేపట్టిన వైయస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు భూ రక్ష పథకం పై వివిధ శాఖల అధికారులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రైతు శ్రేయస్సు కోసం భూములను క్రమబద్ధీకరించుటకు అసలైన రైతులకు భూములను అప్పజెప్పేందుకు ఈ పథకం ప్రవేశపెట్టారని తెలిపారు. ఎంపీడీవో ఏం భాస్కర్, డిప్యూటీ తాసిల్దార్ రవికుమార్ ,ఈవో ఆర్ డి ప్రసాదు ఈ పథకంపై అధికారులకు శిక్షణ ఇచ్చారు. అదేవిధంగా కూనలమ్మ పాడు ,హసనాపురం గ్రామాల్లో ఇప్పటికే సర్వే జరిగి ఉన్నందున ఆయా గ్రామాల్లో పనిచేసిన పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వో ,సర్వేయర్ సైతం వారి అనుభవాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, గ్రామ రెవెన్యూ అధికారులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ,సచివాలయ సర్వేయర్లు ,డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

కాలువల్లో పేరుకుపోయిన గుర్రపు డెక్కలను తొలగించాలి

బిజెపి నమామి గంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్

విశాలాంధ్ర-నెల్లూరు (కార్పొరేషన్): జిల్లా వ్యాప్తంగా సాగునీటిపారుదల కాలువల్లో గుర్రపు డెక్క పేరుకుపోయి ఉందని బిజెపి నమామి గంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ తెలిపారు. జల వనరుల శాఖ ఎస్ ఈ కృష్ణమోహన్ కు ఈ మేరకు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి వచ్చాక నీటిపారుదల కాలువల నిర్వహణ కొరకు నిధులు విడుదల చేయలేదన్నారు. మూడేళ్ల కాలంలో నీటిపారుదల కాలువలను శుభ్రం చేసిన రైతులు కాంట్రాక్టర్లకు 200 కోట్ల రూపాయల మేర బకాయిలు చెల్లించాల్సి ఉందన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి కారణంగా నెల్లూరు జిల్లాలో నీటిపారుదల కాలువల్లో పూడికతీయుట, గుర్రపు డెక్క తొలగించడం వంటి పనులు చేసేందుకు కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదన్నారు. జలవనరుల శాఖ నిర్లక్ష్యం కారణంగా ఈఏడాది పంటల దిగుబడి కూడా తగ్గిపోతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. నీటిపారుదల కాలువలో పూడికతీత, గుర్రపు డెక్క తొలగించి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు

అందరికీ అక్షరాస్యతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం:ఏపీవో

విశాలాంధ్ర - తోటపల్లిగూడూరు: నూరు శాతం అక్షరాస్యత సాధనే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అడల్ట్ ఎడ్యూకేషన్ అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ వి. ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. తోటపల్లిగూడూరు మండల పరిషత్ సమావేశ మందిరంలో అక్షర చైతన్య రెండవ విడత శిక్షణా తరగతులు జరిగాయి. ఎంపీడీఓ కన్నం హేమలత, ఎంఇఓ సన్నపురెడ్డి వేణుగోపాల్ రెడ్డి పర్యవేక్షణలో జరిగిన ఈ తరగతులకు ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా అయన అక్షర చైతన్యం ఫేస్-2 కార్యక్రమంపై మండలంలోని మహిళా పోలీసులు, వెల్ఫేర్ అసిస్టెంట్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని అన్ని సచివాలయాల పరిధిలో ప్రతిష్టాత్మకంగా కార్యక్రమాన్ని అమలు చేసి అభ్యాసకులను నూరు శాతం అక్షరాస్యులుగా తీర్చి దిద్దాలన్నారు. ఈ మేరకు అవసరమైన సిబ్బంది చర్యలు తీసుకోవాలని అయన సూచించారు. నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తయారు చేసేందుకు అక్షర చైతన్య కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఎంపీడీవో హేమలత తెలిపారు. అక్షర చైతన్య కార్యక్రమాన్ని ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా భావిస్తోందని ఎంఇఓ వేణుగోపాల్ రెడ్డి చెప్పారు. శిక్షణా తరగతులకు సచివాలయాల వెల్ఫేర్ అసిస్టెంట్లు, మహిళా పోలీసులు తదితరులు హాజరయ్యారు.

జిల్లాలో కుష్టువ్యాధి నివారణకు చర్యలు చేపట్టాలి:కలెక్టర్

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో:జిల్లాలో కుష్టు వ్యాధి లక్షణాలున్న వారిని గుర్తించి సకాలంలో వైద్య సేవలు అందించాలని, ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కెవిఎన్ చక్రధర్ బాబు అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో కుష్టు వ్యాధి నిర్మూలనపై జిల్లా సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ముందుగా జిల్లాలో కుష్టు వ్యాధి నిర్మూలనకు చేపట్టాల్సిన కార్యక్రమాలు, లక్షణాలను గుర్తించడం, చికిత్స అందించడం వంటి అంశాలపై జిల్లా వైద్యాధికారి పెంచలయ్య కమిటీ సభ్యులకు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 15 నుంచి డిసెంబర్ 5వ తేదీ వరకు కుష్టు వ్యాధి ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, వాలంటీర్లు జాగ్రత్తగా చేపట్టాలన్నారు. వ్యాధి లక్షణాలు ఉన్న వారిని గుర్తించి వారికి సకాలంలో వైద్య సేవలు అందించాలన్నారు. ఈ సర్వే కార్యక్రమాన్ని ప్రత్యేక అధికారులు, వైద్య సిబ్బంది పర్యవేక్షించాలని ఆదేశించారు. జిల్లాలో కుష్టు వ్యాధి ప్రబలకుండా, అన్ని ముందస్తు చర్యలు చేపట్టేందుకు ఈ సర్వే ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఇంటింటికి వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలు సేకరించి, వారి ఆరోగ్య స్థితిగతులను తెలుసుకొని ఎవరికైనా కుష్టు వ్యాధి లక్షణాలు ఉంటే వారిని స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తీసుకెళ్లి పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించాలన్నారు. అలాగే సీజనల్ వ్యాధులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని వైద్య సిబ్బందికి సూచించారు. అనంతరం కుష్టి వ్యాధి ఇంటింటి సర్వే కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి పెంచలయ్య, జడ్పీ సీఈవో చిరంజీవి, జిల్లా పంచాయతీ అధికారి ధనలక్ష్మి, జిల్లామలేరియా అధికారి హుస్సేనమ్మ, నేషనల్ హెల్త్ మిషన్ డిస్టిక్ ప్రోగ్రాం ఆఫీసర్ సతీష్ చంద్ర, డాక్టర్ కె పవిత్ర, వైద్య సిబ్బందిపాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందాలి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: మండలంలోని సచివాలయం పరిధిలో ఉన్నగ్రామాలలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమపథకాలు అందాలని స్థానిక శాసన సభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని మండలప్రజాపరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీలో కట్టాల్సిన కరెంటు చార్జీల చెల్లింపు విషయంలో ఎందుకు అలసత్వం వహిస్తున్నారని పంచాయతీ కార్యదర్శులను ఆరాతీశారు. పంచాయతీలో 14,15 వ ఆర్థిక సంఘం నిధులు ఉన్నపుడు ఎందుకు కట్టడం లేదన్నారు. పంచాయతీ కార్యదర్శులు అందరూ ప్రతి నెలా కరెంట్ బిల్లు ఎంత వస్తుందో తెలుసుకోని ఎప్పటికప్పుడు కట్టాలని అన్నారు. జనవరి నాటికి 75 శాతం ఇంటి పన్నులు వసూలు చేయాలని అన్నారు.ప్రతి ఒక్కరూ పంచాయతీ లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని అన్నారు. జెడ్పీటీసీ ఇంటూరి భారతి, ఎంపీపీ పొనుగోటి మౌనిక,ఎంపిడిఓ రఫిక్ అహ్మద్,యంఈఓ రవికుమార్,ఏపీఓ సమీర్ బాషా, మండల వ్యవసాయ శాఖ అధికారి యం. హేమంత్ భరత్ కుమార్, ఆర్.డబ్యూ జె.ఈ. శిరీష, విద్యుత్ ఏఈ మధుబాబు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు

వసతి గృహాలు గురుకులాల్లో మెరుగైన వసతులు కల్పించండి: కలెక్టర్

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో:జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలను నాడు నేడు పథకం కిందఅన్ని మౌలిక వసతులతో సుందరంగా తీర్చిదిద్దేందుకు సిద్ధం కావాలని కలెక్టర్ కెవిఎన్ చక్రధర్ బాబు అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ వారి క్యాంపు కార్యాలయంలో నాడు నేడు పథకం రెండవ దశ కింద ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ వసతి గృహాలు గురుకుల పాఠశాలల్లో చేపట్టవలసిన అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నాడు నేడు పథకం రెండవ దశ కింద జిల్లాలోని ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ వసతి గృహాలు గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని మౌలిక వసతులు కల్పించాల్సి ఉంటుందన్నారు. వాటిలో ముఖ్యంగా మరుగుదొడ్లు, విద్యుద్దీకరణ, సాగునీరు, ఫర్నిచర్, రంగులు వేయడం, చిన్న పెద్ద మరమ్మతులు చేపట్టడం, వంటగది ఆధునీకరణ, ప్రహరీల నిర్మాణం, దోమల నివారణ ఏర్పాట్లు, క్రీడా సామాగ్రి గ్రంథాలయ పుస్తకాలు సమకూర్చుట, పరిసరాల పరిశుభ్రత వంటి అన్ని మౌలిక సదుపాయాలను కల్పించాల్సి ఉంటుందన్నారు. వసతి గృహాలను రెండు దశల్లో, గురుకుల పాఠశాలలను మూడు దశల్లో అభివృద్ధి చేయాల్సి ఉంటుందన్నారు. ఇందుకోసం తొలుత ఒక వసతి గృహాన్ని, ఒక గురుకుల పాఠశాలను ఎంపిక చేసి వాటిని ఆదర్శవంతంగా అన్ని వసతులతో తీర్చిదిద్దాల్సి ఉంటుందన్నారు. ఇందుకోసం కోవూరులోని ఎస్సీ బాలుర వసతి గృహాన్ని, ముత్తుకూరులోని ఎస్సి గురుకుల పాఠశాలను సంబంధిత ఏజెన్సీలు తనిఖీ చేసి అవసరమైన మౌలిక వసతులను సమకూర్చేందుకు అయ్యే ఖర్చుల అంచనాలను తయారుచేసి ప్రభుత్వానికి వెంటనే ప్రతిపాదనలు పంపాల్సి ఉంటుందన్నారు. అంతకుమునుపు బీసీ సంక్షేమ అధికారి వెంకటయ్య మాట్లాడుతూ జిల్లాలో నాడు నేడు పథకం రెండవ దశ కింద 74 సంక్షేమ వసతి గృహాలను అభివృద్ధి పరిచేందుకు ఎంపిక చేసామని కలెక్టర్ కు వివరించారు. అందులో 36 ఎస్సీ, 35 బీసీ, మూడు గిరిజన సంక్షేమ వసతి గృహాలు ఉన్నాయన్నారు అలాగే 11ఎస్సీ ,బీసీ, గిరిజన గురుకుల పాఠశాలలు ఉన్నాయన్నారు.ఈ సమావేశంలో బీసీ ఎస్సీ సంక్షేమ అధికారి వెంకటయ్య ఐటీడీఏ పీవో మందా రాణి, సర్వ శిక్ష సహాయ ప్రాజెక్టు సమన్వయకర్త ఉషారాణి, గురుకుల పాఠశాలల సమన్వయకర్త హేమలత సర్వ శిక్ష కుమార్ గురుకుల పాఠశాలల ప్రిన్సిపాల్ లు పాల్గొన్నారు.

ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ... గో బ్యాక్: సిపిఐ

విశాలాంధ్ర-కందుకూరు: ఆంధ్ర ప్రదేశ్ కి అన్యాయం చేస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గో బ్యాక్ అంటూ సిపిఐ సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్డీవో కార్యాలయం ముందు నిరసన జరిగింది. సిపిఐ సిపిఎం రాష్ట్ర సమితుల పిలుపులో భాగంగా ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పీ. మాలకొండయ్య మాట్లాడుతూ ఎంతోమంది త్యాగాలతో సాధించుకున్న విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటు వ్యక్తులకు కారు చవకగా ప్రధానమంత్రి అప్పగించటం ప్రజలకు తీరని అన్యాయమని ఉన్నారు .కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ కి చేస్తున్న అన్యాయంపై ప్రశ్నించలేని పరిస్థితిలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఉన్నారని ఆయన అన్నారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు మాట్లాడుతూ భారతదేశంలో ఉన్న సిరిసంపదలను ఇద్దరు ముగ్గురు కార్పోరేట్ శక్తులకు నరేంద్ర మోడీ కారు చౌకగా అమ్ముకుంటున్నారని విమర్శించారు .విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని ఆనాడు విద్యార్థి లోకం నినదించి సాధించుకున్న ప్రభుత్వ రంగ సంస్థలను కేంద్ర ప్రభుత్వం అమ్ముకోవడమే పనిగా మునగగితేలుతున్నదని అన్నారు. ఆంధ్రప్రదేశ్ కి ప్రత్యేక హెూదా ఇస్తానన్న నరేంద్ర మోడీ విభజన హామీలు అమలు చేయని ప్రధానమంత్రి ఏ ముఖం పెట్టుకొని ఆంధ్ర ప్రదేశ్ వస్తున్నారని ఆయన నిలదీశారు. సిపిఎం జిల్లా నాయకులు ఎస్ ఏ గౌస్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు రోజురోజుకి పెరిగిపోతున్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించలేని పరిస్థితుల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి పరిపాలన కొనసాగుతున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి పి బాలకోటయ్య ఏఐటీయూసీ నియోజకవర్గ సహాయ కార్యదర్శి నీలిశెట్టి నరసయ్య షేక్ హుస్సేన్ ఏఐవైఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు దుర్గా ప్రసాద్ సిపిఐ నాయకులు కే మురళీకృష్ణ ఎన్ రామారావు, బొల్లోజుల బాల బ్రహ్మాచారి, కోటేశ్వరరావు, సీతారామయ్య సిపిఎం నాయకులు దాసరి రామ్మూర్తి, వెంకట్రావు ,మాలకొండ రాయుడు, ఎస్ కే మల్లికా, ప్రసాద్, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

ముస్లీంలను దగా చేసిన జగన్ ప్రభుత్వం:టిడిపి

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో: తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ జిల్లా ,నగర మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది రాష్ట్రంలో ఈరోజు మైనార్టీ దినోత్సవం రోజున ముస్లిం మైనార్టీల దగా దినోత్సవంగా మార్చిన జగన్ రెడ్డి మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాఫర్ షరీఫ్ మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మైనార్టీ దినోత్సవం ను అంగరంగ వైభవంగా చేసే వాళ్ళు ఈసారి నామమాత్రపు కార్యక్రమంతో సరిపెట్టుకున్న వైసిపి ప్రభుత్వం.గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ముస్లిం మైనారిటీలకు ఇచ్చిన ఏపథకాన్ని కూడా ఈవైసీపీ ప్రభుత్వం అమలు చేయలేదు.అన్ని అబద్ధపు ప్రచారాలు చేసి ముస్లిం మైనార్టీలను మోసం చేసిన ప్రభుత్వం యొక్క వైసీపీ ప్రభుత్వం అని అన్నారు.పార్లమెంట్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు మైనద్దీన్ మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ముస్లిం మైనార్టీలకు దుల్హన్ పథకం గాని మైనార్టీ లోన్లు గాని ఇమామ్ మోజల్లు జీతాలు గాని మసీదు మరమ్మతులు గానీ చేసినటువంటి ఘనత తెలుగుదేశం పార్టీకి దక్కుతుంది .ముస్లిం మైనార్టీ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ తెచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీది అప్పటి ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు తీసుకొని వచ్చారని అన్నారు.ఇకనైనా వైసిపి ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు మేయర్లు కార్పొరేటర్లు అందరు కలిసి ముస్లిం మైనార్టీల హక్కుల కోసం ముఖ్యమంత్రి దగ్గర మాట్లాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.రాబోవు తెలుగుదేశం ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దగ్గరకు నెల్లూరు లో ఉన్నటువంటి మైనార్టీ నాయకుల అందరం కలిసి ముస్లిం మైనార్టీల హక్కుల కోసం నిరంతరం పోరాడుతూ రావాల్సిన హక్కులను ముస్లిం మైనార్టీలకు చేకూర్చే విధంగా పనిచేస్తామని అన్నారు.నగర మైనార్టీ సెల్ అధ్యక్షుడు సాబీర్ ఖాన్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాజ్యాంగం కల్పించిన మాట్లాడే స్వేచ్ఛను కోల్పోయే ప్రమాదం యొక్క వైసీపీ ప్రభుత్వంలో ఏర్పడింది. నిత్యం మైనార్టీలపై జరుగుతున్న దారుణాలకు మైనార్టీ యొక్క సమస్యలపై పోరాడేటువంటి నాపై అక్రమ కేసులు బనాయించి మా పై పెట్టడం రూరల్ ఎమ్మెల్యే చేసినా దారుణమని అన్నారు.నేను ఏటువంటి తప్పు చేయలేదు నేను ఏటువంటి ప్రమాణానికి అయినా సిద్ధంగా ఉన్న అలాగే ఈ కుమార్ హరి కుమార్ కేసులో సూత్రధారులు పాత్రధారులు మీరు తప్పు చేయకుండా ఉంటే ఎక్కడికైనా బహిరంగ ప్రమాణం చేయడానికి మీరు సిద్ధమా అనీ సవాల్ విసిరారు .రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి చేయాల్సిందంతా చేసి ఏం తెలియనట్టుగా వివరిస్తున్నారు శ్రీధర్ రెడ్డిని చూస్తూ ఉంటే బోయ వాడి కథ గుర్తుకొస్తుంది బోయవాడు ఒక వల తీసుకొని పావురాలపై వేస్తే అవి ఒక్కొకడిగా వచ్చేస్తాయని అనుకున్నారు కానీ ఆ పావురాలు మొత్తం ఏకమై ఐకమత్యంతో ఆ వలనే ఎగరేసుకొని పోతాయి అలాగే ఎమ్మెల్యే మీరు వలవేసి ముస్లింస్ మైనార్టీ సోదరులను క్రైస్తవ సోదరులను హిందూ సోదరులను బుట్టలో వేసుకున్నాం అనుకుంటున్నారు కానీ వీళ్ళందరూ ఐకమత్యంతో మిమ్మల్ని ఇంటికి పంపించే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నారు. పై కార్యక్రమంలో అసిఫ్ పాషా నౌషాద్ హఫీజ్ ఆశ్లం సత్తార్ కరిముల్ల ఇక్బాల్ హస్నన్ ఖాన్ రబ్బానీ మొఘల్ మజీద్ తదితరులు పాల్గొన్నారు.

షేక్ అమీయా ముబీన్‌ను అభినందించిన కలెక్టర్

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో: నెల్లూరు నగరానికి చెందిన షేక్ అమీయా ముబీన్ న్యాయ శాస్త్ర విభాగంలో మొదటి స్థానంలో నిలిచి బంగారుపతకం సాధించినందులకు జిల్లా కలెక్టర్ కెవిఎన్ చక్రధర్ బాబు అభినందించారు.తమిళనాడు లోనిఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయంలో ఈ ఏడాది మేలో జరిగిన పరీక్షల్లో న్యాయ శాస్త్ర విభాగంలో మొదటి ర్యాంకు సాధించి ఈనెల 10వ తేదీ గురువారం అక్కడ జరిగిన స్నాతకోత్సవంలో లోకసభ స్పీకర్ ఓం బిర్లా చేతులమీదుగా బంగారు పతకాన్ని, డిగ్రీ పట్టాను అమియా ముబీన్ అందుకున్నారు.అనంతరం ఆమె శుక్రవారం సాయంత్రం తన తల్లిదం డ్రులు న్యాయవాదులైన షేక్ ఆరిఫ్ మాలిక్, పఠాన్ కమీల, కలెక్టరేట్ పరిపాలన అధికారి షేక్ షఫీ మాలిక్ లతో కలిసి జిల్లా కలెక్టర్ ను వారి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాన్ని అందజేశారు. డిగ్రీ పట్టాను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అమీయా ముబీన్ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లాఖ్యాతిని ఇనుమడింపజేసినందులకు అమియా ముబీన్ ను అభినందించారు.

మస్తాన్‌ను పరామర్శించిన చేజర్ల

విశాలాంధ్ర-ఉదయగిరి :స్థానిక ఎంపీటీసీ పెద్ద మస్తానీ భర్త వీరారెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ మస్తాన్‌ను మజీ మండల అధ్యక్షులు నెల్లూరు జిల్లా వైఎస్ఆర్సిపి ప్రధాన కార్యదర్శి చేజర్ల సుబ్బారెడ్డి శుక్రవారం ఆయన స్వగృహంలో పరామర్శించారు గతంలో గుండెకు చెన్నైలోని ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్న ఆయన్ను చేజర్ల పరామర్శించారు. త్వరగా కోలుకొని గతంలోగా మరల విధులు నిర్వహించాలని అన్నారు. ఆయన వెంట షేక్ దస్తీర్ అహ్మద్ జాఫర్ అహ్మద్ ఎండి రియాజ్ మాజీ ఎంపీటీసీ ఉప్పుటూరి హరి పాల్గొన్నారు

రాజధానికి చేరిన నిర్వాసితులు

విశాలాంధ్ర-ముత్తుకూరు: ఏపీ జెన్కో థర్మల్ విద్యుత్తు ప్రాజెక్టు నిర్వాసితులు రాజధాని లోని విద్యుత్ సౌదా వద్ద శుక్రవారం ఆందోళనకు దిగారు. దామోదరం సంజీవయ్య థర్మాలు ప్రాజెక్టును నష్టాల పేరుతో ప్రైవేటీకరించవద్దంటూ అలాగే నిర్వాసితులమైన తమకు శాశ్వత ఉద్యోగాలు కల్పించాలంటూ నిర్వాసితులు, కార్మికులు చేస్తున్న ఆందోళన 31 వ రోజుకు చేరుకుంది. భూమి కోల్పోయిన నిర్వాసితులు మూడు బస్సులలో రాజధాని విద్యుత్ సౌదా సౌదా వద్ద శుక్రవారం తమకు న్యాయం చేయాలంటూ ఆందోళన దిగడంతో రాష్ట్ర విద్యుత్ ఉన్నతాధికారులు వారితో చర్చలు జరిపారని భూమి కోల్పోయిన నిర్వచనం తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాసితులు ఫోన్లో విలేకరులతో మాట్లాడుతూ ఎనర్జీ సెక్రటరీ నీ, జన్కో ఎండిని తాము కలిసామని అయితే ప్రాజెక్టు కోసం భూములు ఇచ్చిన వారికి, నిర్వాసిత గ్రామాల వారికి తగిన న్యాయం చేస్తామని ఆందోళన చెందవద్దని హామీ ఇచ్చారని వారు తెలిపారు.

ఉపాధి హామీ సామాజిక తనిఖీ

విశాలాంధ్ర-మర్రిపాడు:స్థానిక మండల పరిషత్ ఆవరణలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 13,14 విడతల సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్ నిర్మలాదేవి పాల్గొన్నారు. ఉపాధి హామీ పథకం బృహత్తరమైన ప్రక్రియని ప్రజలు సహకరిస్తేనే విజయవంతం అవుతుందన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే అభ్యంతరాలు ఉత్పన్నమవుతాయని తెలియజేశారు. గ్రామాభివృద్ధికి అవసరమైన వాటిని గ్రామసభలో ఎంపిక చేయాలని సూచించారు. ఏపీఓ,టిఏలు ఈసీలు ప్రతి వారం సమావేశం నిర్వహించాలన్నారు. అలాగే రోడ్ల కు ఇరువైపుల మొక్కలు నాటగా ఎండిపోయాయి. తిరిగి మొక్కలు నాటుతామనిఫీల్డ్ అసిస్టెంట్లు తెలియజేశారు. కొన్ని చోట్ల పని వద్ద సౌకర్యాలు కల్పించాలని కూలీలు కోరారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ సుధాకర్ రావు క్వాలిటీ కంట్రోలర్ వేణుగోపాల్ రెడ్డి ఎస్ఆర్పి కాంతయ్య ఏపీవోలు సునీల్ కుమార్, లక్ష్మీనరసయ్య మరియు పిఏలు ఈసీలు డీఆర్పీలు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

కోటంరెడ్డిని కలిసిన సిపిఎం నాయకులు

విశాలాంధ్ర-నెల్లూరు: నెల్లూరు నగరం పదహారవ డివిజన్ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని సిపిఎం నాయకులు కాయం శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఫ్లైఓవర్ సాధన కమిటీ సభ్యులు సిపిఎం నాయకులు రూరల్ ఎమ్మెల్యే ని కలిసి నెల్లూరు చింతా రెడ్డిపాలెం జంక్షన్ వద్ద గల ఫ్లైఓవర్ని వెంటనే పూర్తిచేసి ప్రజలకు అందించాలని ఇప్పటికే అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నారని అనేకమంది అంగవికలాంగులుగా అవుతున్నారని నిత్యం ఈ రోడ్డు గుండా హాస్పిటల్స్ స్కూల్స్ ఇతర ప్రాంతాలకు ఒక గంటకు 2000 మంది పయనిస్తుంటారని సిపిఎం నాయకులు తెలిపారు సిపిఎం నాయకులు అనంతరం రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి అర్జీ ఇవ్వడం జరిగింది శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో బ్రిడ్జి చాలా అవసరమని ఎందరో ప్రాణాలు కోల్పోయేది వాస్తవమని అనేక గ్రామాల నుంచి ముఖద్వారం గా ఉన్న ప్రాంతమని ఈ యొక్క బ్రిడ్జి కోసం తన శక్తి వంచన లేకుండా సమ్మె ద అధికారుల దృష్టికి తీసుకెళ్తానని అన్నారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కోటిరెడ్డి సింగారెడ్డి మధుసూదన్ రెడ్డి కొట్టెం రామ్మూర్తి జొన్నవాడ కోదండపాణి శ్రీనివాసులు ముంగమూరు బాలకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు

లోకేష్ ని కలిసిన గుంటుపల్లి దంపతులు

విశాలాంధ్ర - కావలి : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు ని శుక్రవారం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, తెలుగు మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, ఆర్ టిఎస్ రాష్ట్ర ట్రైనర్ గుంటుపల్లి శ్రీదేవి చౌదరి దంపతులు కలిశారు. బాపట్ల, పల్నాడు జిల్లాలకు ఆర్ టిఎస్ రాష్ట్ర ట్రైనర్ గా వివిధ నియోజకవర్గాల్లో ఆమె చేస్తున్న కార్యక్రమాలను లోకేష్ కి వివరించారు. విశేషంగా ఆదరణ వస్తున్న ఆర్ టిఎస్ కార్యక్రమం ఇలాగే కొనసాగించాలని, పార్టీ అభివృద్ధి కి ఇదే విధంగా కృషి చేయాలని, తెలుగుదేశం పార్టీ 2024 లో అధికారంలోకి వచ్చేలా కృషి చేయాలని లోకేష్ గుంటుపల్లి దంపతులకు తెలిపారు. ఒక మహిళగా పార్టీ అభివృద్ధి కి కృషి చేస్తున్న తీరును ఆయన ప్రశంశించారు.

జగనన్న శాశ్వత భూహక్కుపై అవగాహన

విశాలాంధ్ర-ఉలవపాడు: జిల్లా పంచాయతీ అధికారి, నెల్లూరు వారి ఆదేశాల ప్రకారం ఈరోజు ఉలవపాడు మండల స్త్రీ శక్తి భవనం - వెలుగు కార్యాలయంలో స్వమిత్వ వైయస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు మరియు భూ రక్ష పథకం పై అవగాహన మరియు శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది .ఈ సదస్సులో శ్రీ హనుమంత ప్రసాద్,అడిషనల్ డైరెక్టర్,సర్వే అండ్ లాండ్ రికార్డ్స్ వారు, శ్రీమతి యల్. చెంచమ్మ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి వారు,శ్రీ షేక్ మహ్మద్ హుస్సేన్, తహసీల్దార్ వారు,శ్రీ శ్రీనివాసరావు మండల సర్వేయర్ గారు, అందరు పంచాయతీ కార్యదర్శులు , అందరు వీఆర్వోలు, అందరు సర్వేయర్లు , అందరు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు , అందరు డిజిటల్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు.

నెహ్రూవిగ్రహం,ఇందిరా గాంధీవిగ్రహంలకు పెయింటింగు,మెట్లు ఏర్పాటు చేయాలి:కాంగ్రెస్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు:నెల్లూరు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు చేవూరు దేవకుమార్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ ప్రధాన మంత్రులు స్వర్గీయ జవహర్లాల్ నెహ్రూ జయంతి 14,ఇందిరా గాంధీ జయంతి19న సందర్భంగా నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ హరితని కలిసి నెహ్రూ విగ్రహం ఇందిరాగాంధీ విగ్రహాలకి పూల డెకరేషన్ పెయింటింగు, మెట్లు ఏర్పాటు చేయవలసినదిగా వినతి పత్రం అందజేయడం జరిగింది. పై కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పీసీసీ సభ్యులు టి,బాలసుధాకర్, సిటీ ఇంచార్జీ ఫయాజ్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పప్పర్తి గణేష్ బాబు జిల్లా మైనారిటీ అధ్యక్షులు అల్లావుద్దీన్, ఉపాధ్యక్షులు ఫజులుద్దీన్, మణి, తదితరులు పాల్గొన్నారు.